## బీఆర్ఎస్‌లోకి మియాపూర్ మాజీ సర్పంచ్



బీరం విజయమ్మ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కురుమయ్య

చిన్నంబావి, నవంబర్ 20: మండలంలోని మియాపూర్ గ్రామ మాజీ సర్పంచు ఎరుకల కురుమయ్య సోమవారం ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకట్రామమ్మ ఆధ్వర్యంలో బీరం విజయమ్మ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు గులాబీ కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎరుకల కురుమయ్య మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గంలో బీరం హర్షవర్ధన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి పార్టీలో చేరానని అన్నారు. అనంతరం బీరం విజయమ్మ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా హర్షవర్ధన్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిన్నారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నారాయణనాయక్, జీవికే నాయుడు ఉన్నారు.

## కాంగ్రెస్‌ను నమ్ముకుంటే అంధకారమే..



మల్లేశ్వరంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న పోతుల వేంకటేశ్వర్లు

పెంట్లవెల్లి, నవంబర్ 20: కాంగ్రెస్‌ను నమ్ముకుంటే అంధకారంమే అన్ని పెంట్లవెల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుల వేంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండంలోని మల్లేశ్వరంలో కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు 70 సంవత్సరాలుగా గ్రామాల్లో రైతులు అభివృద్ధికి నోచుకోకుండా అంధకారంలో ఉన్నారని, ప్రత్యేక రాష్టం వచ్చినాక సీఎం కేసీఆర్ హయాంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. రైతాంగానికి పెద్దపీట వేశారని, కేవలం తొమ్మిదిన్నర ఏండ్లలోనే ప్రగతి పథంలో తెలంగాణ రాష్ట్రం దూసుకు పోతున్నదన్నారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రాష్ట్రం అంధకారంలోకి పోతుందని ఓటర్లకు వివరించారు. కొల్లాపూర్ నియోజకవర్గాన్ని తక్కువ సమయంలో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని, కారు గుర్తుపై ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ ఈశ్వరీకుమార్, నాయకులు నరసింహ, కురుమయ్య, లక్ష్మయ్య, స్వాములు, పెద్దకురుమయ్య ఉన్నారు.

## బీరంను గెలిపించుకుందాం



పాన్‌గల్‌లో ప్రచారం చేస్తున్న గౌరారం వెంకట్‌రెడ్డి, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి

పాన్‌గల్, నవంబర్ 20: మండలకేంద్రంతోపాటు అన్నారం, కేతేపల్లి, చింతకుంట, మాందాపూర్, బుసిరెడ్డిపల్లి, కదిరేపాడు తదితర గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఉద్యమ నేత గౌరారం వెంకట్‌రెడ్డి, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, ఎన్నికల మ్యానిఫెస్టో గురించి వివరించారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి మారుపేరు బీఆర్ఎస్

- కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- కాంగ్రెసోళ్ల మాటలకు మోసపోవద్దు
- కుడికిళ్ల, నార్లాపూర్, లచ్చనాయక్‌తండా, ముక్కిడిగుండంలో ప్రచారం
- బీఆర్ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి



కొల్లాపూర్ మండలం కుడికిళ్లలో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్, నవంబర్ 20: తెలంగాణ ఉద్యమ రథసారధి, ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని కొల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి కొల్లాపూర్ మండలం కుడికిళ్ల, నార్లాపూర్, లచ్చనాయక్‌తండా, ముక్కిడిగుండం గ్రామాల్లో ఎన్నికల ప్రచార సభల్లో ఎమ్మెల్యే బీరం మాట్లాడారు. అయితే ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే బీరంకు జన నీరాజనాలు పలుకుతూ ఊరేగించారు. ఈ సందర్భంగా ప్రచారరథంపై నుంచి మాట్లాడుతూ సమైక్య పాలనలో తెలంగాణ ఎట్లుండే. సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధిలో పరుగులుపెట్టిందన్నారు. దేశానికి వెన్నముకైన రైతాంగం బాగుంటేనే దేశ పురోభివృద్ధి చెందుతుందన్న ముందుచూపుతో తొలిసారిగా కేసీఆర్ సీఎం కాగానే సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టి వాటిని పూర్తి చేయడం మూలంగానే నేడు రైతాంగానికి సాగు నీరు పుష్కలంగా అందుతుందన్నారు. వ్యవసాయానికి 24గంటలు నాణ్యమైన కరెంట్, రైతులు పండించిన ధాన్యాన్ని దళారీల చేతుల్లో రైతులు మోసపోకుండా గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు వేస్తున్నది దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని బీరం హర్షవర్ధన్ రెడ్డి వివరించారు. తెలంగాణలో సబ్బండ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ముందుచూపుతో అనేక సంక్షేమ పథకాలను చేపట్టారని అన్నారు. అందుకే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతోనే నార్లాపూర్–మారెడుమాన్‌దిన్నె చిన్నవాగు, ఉడుముల వాగుపైన వంతెనల నిర్మాణాలు, కొత్త గ్రామపంచాయతీల నిర్మాణాలు, పెద్దవాగు పై రూ.9.45కోట్లతో హైలెవల్ వంతెన మంజూరైన విషయాన్ని గుర్తు చేశారు. అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, తనను ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెసోళ్లు అధికార దాహం కోసం చెప్పే మాయమాటలకు మోసపోకుండా విజ్ఞతతో ఆలోచించి,మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ నిత్యం మీకు అండగా ఉండే తనను మీ తమ్ముడిలా,మీ కొడుకులా,మీ బిడ్డగా భావించి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామచందర్‌యాదవ్,ఎంపీటీసీలు కొండ్రబుచ్చయ్య,పాండునాయక్,బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్‌రావు,లక్ష్మణ్‌రావు,సర్పంచులు శంకర్‌నాయక్,దశరథంనాయక్,చిట్టెమ్మ వెంకటయ్య.వేణుగోపాల్ యాదవ్ తదితరులున్నారు.

## బీఆర్ఎస్‌లోకి చేరికలు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 20: అభివృద్ధి, సంక్షేమం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని నమ్ముతుండటం వల్లే ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు గులాబీపార్టీలో భారీగా చేరుతున్నారని ఆ పార్టీ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బాచారంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి బీరం ఆహ్వానించారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధిని చూస్తేనే, ఇతర పార్టీల్లో భవిష్యత్ లేదని అర్థమవుతోందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి అన్ని విధాలా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలను అందించానని అన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉన్నారు.

# ప్రగతికి మరోసారి పట్టం కట్టండి



చిన్నంబావి: కొప్పునూర్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న జెడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు

చిన్నంబావి/వీపనగండ్ల, నవంబర్ 20: బీఆర్ఎస్ కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి మరోసారి గెలిపించాలని జెడ్పీటీసీ వెంకట్రామమ్మ అన్నారు. సోమవారం మండలంలోని కొప్పునూరులో సర్పంచు నంది కౌలస్య, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమె ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. గత ప్రభుత్వాలు కొల్లాపూర్ ప్రాంతాన్ని పట్టించుకోకుండా గాలికి వదిలేశాయన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సీఎం కేసీఆర్ సహకారంతో కొల్లాపూర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీరం హర్షవర్ధన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నూతనంగా ఏర్పాటైన చిన్నంబావి మండలాన్ని ఎంతో అభివృద్ధి చేసి చూపించారని, ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులను వెచ్చించి అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్నారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, డేగ శేఖర్, కురుమయ్య, ఉగ్ర నరసింహా, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కార్యకర్తలు సమష్టిగా ముందుకెళ్లాలి

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వీపనగండ్ల మండలంలో 22, 23 తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటించనున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, ఎంపీపీ కమలేశ్వర్ రావు, వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం గోవర్ధనగిరి నుంచి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి, గోపల్‌దిన్నె, సంగినేనిపల్లి, సంపత్‌రావుపల్లి, తూంకుంటలో రాత్రి వరకు నిర్వహిస్తారని తెలిపారు. అలాగే గురువారం ఉదయం బొల్లారం నుంచి ప్రారంభం చేసి వల్లభాపురం, వల్లభాపురంతండా, సంగినేనిపల్లి, కల్వరాల, పుల్గర్‌చర్ల, రంగవరం, వీపనగండ్లలో రాత్రి వరకు ప్రచారంలో పాల్గొంటారన్నారు. మండల బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు సంసిద్ధమై ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



కొల్లాపూర్: కొల్లాపూర్‌లోని కూరగాయలు మార్కెట్‌లో ప్రచారం చేస్తున్న గాలియాదవ్ తదితరులు



కోడేరు: బీఆర్ఎస్‌లో చేరిన వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రావుతో బీరం హర్షవర్ధన్‌రెడ్డి, నాయకులు

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

పెద్దకొత్తపల్లి, నవంబర్, 20: మండల పరిధిలోని పెద్ద కార్పాముల, యాపట్ల పెద్దకొత్తపల్లిలో పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అధికారులు విద్యుత్ సౌకర్యం, మంచినీటి ఏర్పాటు తదితర సౌకర్యాలను పరిశీలించారు. 25వ తేదీ వరకు గ్రామాల్లో ఓటర్ సిప్పులు ఓటర్లకు అందజేయాలని తాసీల్దార్‌కు సూచించారు. చెక్‌పోస్టుల దగ్గర అధికారులు వాహనాలను పకడ్బందీగా తనిఖీ చేయాలని ఆదేశించారు.